జోయెల్ హెంపిల్ మరియు ఆయన భార్య లాబ్రిస్కా
కలిసి 45 సంవత్సరముల నుండి
బోధన మరియు సువార్త సంగీత పరిచర్యను
చేయుచున్నారు.
వారు300 సువార్త గీతములు వ్రాసి పాడినారు,
మరియు వారు, వారి కుటుంబ సభ్యులతో ప్రపంచ
మంతా పర్యటించారు. అమెరికా ప్రభుత్వమునుండి
వారు రచించి పాడిన అనేక పాటలకు గాను
ప్రతిష్టాత్మకమైన 8 డోవ్ అవార్డులను అందుకున్నారు.
జోయెల్ "సంవత్సరాంత గీత రచయిత" గా సువార్త
సంగీత సహవాస సంఘము వలన 10 సార్లు ఎన్నిక
కాబడినారు. ఆయన 2007 అక్టోబరు నందు
దక్షిణ సువార్త సంగీత సహవాస కూటములోనికి
ప్రవేశించబడినది.
వారు నెష్‌విల్లే, టెన్నిస్సి అను ప్రదేశములో వారి
యొక్క నివాసమును ఏర్పరచుకున్నారు.

బోధన & సంగీత CDల కొరకు
పుస్తకములు, ప్రార్థనావసరతల
కొరకు, ఈ క్రింది అడ్రసుకు ఉత్తరము
లేదా ఫోనుకు చేయవచ్చును.

For Free Gospel Tracts, Books &
CD's Please Contact :

HEMPHILL'S INTERNATIONAL MINISTRIES INDIA

Office : 08855 - 279269
Cell : 9989326586
www.thehemphills.com
www.trumpetcallbooks.com

సహో. తాతపూడి ఎస్.ఎస్. సైమన్ పీటర్
7-19, ప్రియదర్శిని నగర్,
రావులపాలెం పోష్ట - 533 238.
తూ॥గో॥జిల్లా. ఎ.పి ఇండియా

Second Print : 9th July 2009, Printed Copies : 20,000

Shocking Admissions

నివ్వెరపరుస్తున్న ప్రవేశములు

Facing The Truth Regarding The Doctrine of the Trinity

త్రిత్వము యొక్క నియమమును గూర్చిన సత్యమును ఎదుర్కొనుట

రచన : రెవ. జోయెల్ హెంపిల్

ప్రియ స్నేహితుడా :

యేసుక్రీస్తు, దైవ సంకల్పము ద్వారా గర్భము దాల్చినవాడు, కన్యగర్భమందు జన్మించినవాడు, పాపములేని దైవ కుమారుడు, విమోచకుడు, మెస్సీయ మరియు **దేవుని చేరుటకు ఏకైక మార్గమని** పరిశుద్ధ గ్రంథము స్పష్టముగా చెపుతున్నది. సమస్తమానవాళి ఆయన యొక్క నామమున మాత్రమే రక్షణపొందగలరు. ఆయన అభిషక్తుడు, నియమింపబడినవాడు, మెప్పుపొందినవాడు, తన తండ్రియైన దేవుని పాదముల యెదుట ఈ రాజ్యమును వుంచబోయే ముందు, ఈ భూగ్రహముపై దైవరాజ్యాన్ని నిర్మించి 1000 సం॥పరిపాలించుటకు నిర్దేశింపబడి అధికారము పొందినవాడు (1 కొరి 15:24-28;ప్రక.20:4-7).

కాని లక్షలమంది త్రిత్వము గలవారు నమ్మి చెప్పే ఏకత్వ బోధన ప్రకారము సర్వశక్తి మంతుడైన దేవుడు, మానవ అవతారము దాల్చలేదు, దేవుడే కుమారుడుగా అవతరించనూ లేదు. యేసు, ముగ్గురిగా వున్న దేవుని రెండవ అవతారము కానే కాదు.

పరిశుద్ధ గ్రంథ ఏకైక దేవుడు ఉన్నవాడు అనువాడుగా, ఉనికి కలిగినవాడుగా, ఒకే వ్యక్తిగా, వున్నాడు.

"నీ దేవుడైన యెహోవా ఆజ్ఞలను గైకొనవలెను" (మోషే మాటలు) (ద్వితీ 8:6). గమనిక : **దేవుడు ఒక్కడే ప్రభువు,** ముగ్గురు కాదు.

"ఓ ఇశ్రాయేలూ, వినుము ; మన **దేవుడైన** ప్రభువు **అద్వితీయ ప్రభువు"** (యేసుని మాటలు). (మార్కు 12:29)

"**అద్వితీయ దేవుని**....తండ్రి" (యేసుని మాటలు) (యోహాను 5:44-ఎస్ఎస్‌బి).

"తండ్రీ...**అద్వితీయ సత్యదేవుడవైన** నిన్నును" (యేసుని మాటలు) (యోహాను 17:3).

"నన్ను సత్పురుషుడని యేల చెప్పుచున్నావు ? **దేవుడొక్కడే** గాని మరి ఎవడును సత్పురుషుడు కాడు" (మార్కు 10:18).

"మనకు ఒక్కడే దేవుడున్నాడు, ఆయన తండ్రి" (1 కొరి 8:6).

అత్యున్నతమైన దేవుడు ముగ్గురుగా లేడు, ఆయన ఒక్కడే.

"యోహోవా నగు నేను నీకు దేవుడను, ఇశ్రాయేలు పరిశుద్ధదేవుడనైన నేనే...నాకు ముందుగా ఏ దేవుడును నిర్మింపబడలేదు నా తరువాత ఏ దేవుడు నుండడు. నేను నేనే యెహోవాను నేను తప్ప వేరొక రక్షకుడు లేడు...**నేనే దేవుడను** మీరే నాకు సాక్షులు ; ఇదే యెహోవా వాక్కు యెహోవానగు నేనే మీకు **పరిశుద్ధ దేవుడను,** ఇశ్రాయేలు సృష్టికర్త (యెష. 43:3;10-12,15). గమనిక : దేవుడే మన యొక్క నిజరక్షకుడు కాని ఆయన అనేకమంది మనుష్యులను "రక్షకులు"గా ఆయా కాలములను బట్టి వినియోగించబడుచుండి మరియు ఆయన తన కుమారుడైన యేసును మనలను శాశ్వతముగా రక్షించుటకు నియమించబడుచుండినది.(2వ రాజులు 13:5, నెహె. 9:27, ఒబద్యా. 1:21; లూకా 1:47, 2:11).

నివ్వెరపరుస్తున్న ప్రవేశములు.

లేఖనములో స్పష్టముగా చెప్పనటువంటి ఒక నియమమును తమ యొక్క రచనలలో ప్రవేశపెడుతున్న అనేకమంది ట్రినిటేరియన్ పండితులను గూర్చి నాకు అత్యంత ఆశ్చర్యముగా వున్నది, త్రిత్వము యొక్క నియమమును, అందులోని తప్పులను నిశితముగా పరిశీలించిన వానిగా మరలా మరలా దీనిని చెబుతున్నాను. ఈ క్రిందివి నివ్వెరపరుస్తున్న వారి యొక్క కొన్ని ప్రవేశములు.

ట్రినిటోరియన్‌లు రోగర్ ఒల్సన్ మరియు కృష్టాపర్‌హాల్ వారి యొక్క పుస్తకము "త్రిత్వము" యొక్క నియమమును ఇలా చెబుతున్నారు.

"ఈ నియమముపై ఉంచబడిన ప్రాముఖ్యతను అర్థము చేసికొనుట అనేకమంది సామాన్య క్రైస్తవులు మరియు విద్యార్థులకు కలవరముగ ఉన్నది. **ఇది అసమాన్యమైనదని లేఖనములో ఎక్కడైనా స్పష్టముగా చెప్పబడినదా.** ఇది లేఖనములో స్పష్టముగా చెప్పబడనపుడు అత్యంత ప్రాముఖ్యమైనదిగా అది ఎలా పుండగలదు?" (పే. 1). "**నూ.ని. పూర్తయిన తరువాత** వివాదస్పదమైన ఉద్రేకములో త్రిత్వము యొక్క నియమము క్రమముగా వృద్ధి చెందినది. సర్వజనులును చేరిన రెండు అతిపెద్ద సభలు : నైసీయ (325 ఎ.డి) మరియు కాన్‌స్టంట్‌నోపుల్ (381 ఎ.డి.) నందు **నాలుగవ శతాబ్దములో త్రిత్వము యొక్క నియమము పూర్తిగా ఒక విపత్తుగా** వీచబడినది." (పే. 1-2).

ట్రినిటేరియన్ డగ్లస్‌మెక్‌క్రీడ్ తన పుస్తకము "ఆయనే పరలోకమునుండి దిగివచ్చెను"లో చెప్పబడినది :

"యేసును దేవుడని నూ.ని. ప్రత్యక్షముగ చెబుతున్నదో లేదో అని నూతన నిబంధన పండితులు ఒప్పుకోవటములేదు. మొదటి శతాబ్దపు యూదాయిజము యొక్క నియమాలలో, యూదుల పూర్వురంగముతో ముందటి క్రైస్తవుల కొరకు సృష్టింపబడినటువంటి కఠినభాష కారణముగ యేసును దేవునిగా నూ.ని. రచయిత వర్ణించలేక పోయెనని అవగతమవుతున్నది...చదువుటకు విరుద్ధమయిన వివాదముగల లేదా ఇతరత్రా విధములుగ 'సిద్ధాంతములు తర్కమూ' చేయు ప్రతిపాద్యాంశము యేసునే గుర్తిస్తున్నదనునది ప్రాముఖ్యముగల గమనిక' (పే.51). "బైబిల్‌పరమైన యూదుల మాట 'మెస్సీయ"లో దైవికన్యాయ యొక్క అర్థాన్ని తెలిపే దేనిని కొనసాగించవలసిన అవసరము లేదు, మరియు మానవత్వము కంటే వేరేవిధముగా వుండే మెస్సీయను, యూదుల యొక్క యేసు దినమును వారు నిరీక్షించుట లేదు" (పే. 55). "యేసుని దైవత్వమును సూచించుటకు ఉపయోగించు నామము 'దేవుని కుమారుడు)', ఈ విధమైన నామము యూదాయిజమునకు తెలియదు. యేసు దినము అనేది అన్యజాతికి అసలే తెలియదు. **ముందటి సంఘము దీనిని చేయలేదు"** (పే. 56).

ప్రొఫె.వర్గీ సి.గుత్రిజా; అను ఒక ట్రినిటేరియన్ పండితుడు అధికముగా కొనుగోలవుతున్న తన పుస్తకము "క్రైస్తవ నియమము"లో వ్రాయబడిన దృఢమైన ఒప్పుకోలులివి :

"త్రిత్వము అను నియమమును పరిశుద్ధ గ్రంథము బోధించుటలేదు. త్రిత్వము అనుపదము 'ముగ్గురు ఒక్కరే', 'ఒక్కరే ముగ్గురూ' ఒక్కటే 'సారము' (లేదా "తాత్పర్యము") అనే భాషగాలేదు. అనాదిగా వస్తున్న **గ్రీకు తత్వశాస్త్రమునుండి తీసుకొనిన** పూర్వ సంఘము యొక్క భాషయే నియమము అనుభాష' (పే. 76-77). "కాని ఇక్కడ స్పష్టమైన సమస్య వున్నది అది (యేసును దేవుడు మరియు రక్షకుడని పిలుచుట) భూమిని ఆకాశమును సృష్టించిన, ఇశ్రాయేలు యొక్క ప్రభువు మరియు రక్షకుడైన దేవుడు ఒక్కడే. యేసునందు ప్రస్తుతము నిజముగ దేవుడువుండే కార్యము చేస్తున్నారని మనము చెబితే, వాస్తవమునకు ఇద్దరు దేవుళ్ళున్నారని-ఒకరు ఆకాశమందు, ఒకరు భూమి పైకి దిగివచ్చి కనిపించారని చెప్పే బోధనను మనము ఎలా తప్పించుకొనగలము ? ఈ సమస్యను నూ.ని. పరిష్కరించలేకపోతున్నది" (పే.78-79). **"పరిశుద్ధ గ్రంథమందు త్రిత్వము యొక్క నియమము కనుగొనబడలేదు"** (పే. 80).

వాల్టర్ ఎల్‌వెల్ ప్రచురించిన "దైవతత్వ శాస్త్రము యొక్క సువార్త నిఘంటువు"లో ట్రినిటిరియన్ జి.డబ్ల్యు. ఖ్రూమ్‌లీ చెప్పినది :

"నియమము యొక్క వాగ్మూలము నూతన నిబంధనలో సంపూర్తిగా వ్యక్తపరచబడలేదు..."(పే. 1112).

గౌరవింపదగిన బైబిల్‌పరమైన పండితుడు ట్రినిటేరియన్ ప్రొఫె.చార్లెస్ సి.రైరి, ప్రసిద్ధిగాంచిన తన పుస్తకము "ప్రాథమిక దైవతత్వశాస్త్రము"లోని ప్రవేశములు :

"ముగ్గురై వున్న దేవుని నియమము యొక్క వాంగ్మూలమును నూ.ని. పూర్తిగా కలిగియుండలేదు. (క్రీతము నుండి 1యోహాను 5:7లో "ఒక్కటైవున్న ఈ మూడు" **లేఖనము యొక్క అసలైన గ్రంథభాగముగా పైకి కనిపించుటలేదు.)"** (పే. 60). "త్రిత్వమును నిర్వచించుట అంత సులభము కాదు. కొన్ని అనేక సమస్యలుగా ప్రకటింపబడినవి. మరికొన్ని పాక్షికముగా ఏకత్వము లేక బిన్నత్వము అనే తప్పులుగ ఉన్నవి". (పే. 61) "త్రిత్వమునకు సంబంధించిన మన ప్రయత్నమందు మొత్తము చర్చ మరియు చిత్రీకరణతో సహా చివరి విశ్లేషణలో ఒక మర్మము వున్నదని మనము తప్పనిసరిగా గుర్తించాలి" (పే. 61). "నాలుగవ శతాబ్దపు రెండవ భాగమునందు తూర్పు ఆసియా లోని కపడోనియా అను చిన్న ప్రాంతము నుండి వచ్చిన ముగ్గురు దైవశాస్త్ర అధ్యాపకులు **త్రిత్వము యొక్క నియమమునకు ఒక నిర్వచనము గల ఆకారమును ఇచ్చారు"** (పే. 65). "కాని మూలముల బుజువు లేనటువంటి లేఖనములలో స్పష్టముగా చెప్పబడనివిగా అనేక నియమములు సువార్తికులవలన ఆమెదించబడినవి. దీనికి మంచి ఉదాహరణను త్రిత్వము యొక్క నియమము ఇచ్చుచున్నది. **త్రిత్వము యొక్క నియమమును బైబిల్ బోధించుట లేదని** చాలా తేటగా చెప్పవచ్చును. ఒకడిగా వున్న దేవుడు ముగ్గురు వ్యక్తులుగా ఉనికి కలిగియున్నాడని 'స్పష్టము'గ చెబుతున్న పాఠ్యాంశము లేక ఒక వచనమును మనము ఊహించినట్లయితే, వాస్తవమునకు **అది ఏ ఒక్క గ్రంథభాగము యొక్క బుజువుకాదు"** (పే. 89). "మనము బోధించలేని ఫలితములు బైబిల్‌లోని బుజువుకాని గ్రంథభాగముగవున్న ముగింపు యొక్క అసత్య వాదనను పైన పేర్కొన్న ఉదాహరణలు నిరూపిస్తున్నవి... **అవి అలాగే వుంటే, దేవుడైన క్రీస్తు లేక దేవుడైన పరిశుద్ధాత్మను లేదా త్రిత్వము యొక్క నియమమును నేనెప్పటికి బోధించను"** (పే. 90).

దేవుని కొరకు నూ.ని. నామమును గూర్చి, "ఎలోహిమ్"లో రైరి చెబుతున్నది :
"**సందేహముగ** (పూర్తి అనుమానము) గ వున్న నామము నుండి అనేక వ్యక్తులు ముగింపునకు వున్నారు" (పే. 58).

ట్రినిటేరియన్ మిల్లర్ జె.ఎరిక్సన్, ఎస్.డబ్ల్యు, బాప్టిస్ట్ థియోలాజికల్ సెమినరి రీసెర్చ్ ప్రోఫెసర్ (సదరన్ బాప్టిస్ట్), త్రిత్వము మీద వ్రాసిన తన పుస్తకము "ముగ్గురు వ్యక్తుల నందు దేవుడు"లో, బలవంతముగ బైబిల్ పరమైన ఆధారముతో చేసిన కొన్ని-కఠిన ప్రవేశములు :

"ఈ నియమము అనేక విధములలో ఎవరికీ తెలియని వివరీతార్థములను సమర్పిస్తున్నది...శతాబ్దములు నుండి సంఘ' ఉనికి యొక్క చర్చను రేపుతున్న ఈ వివాదాస్పదమైన నియమము విశాలముగ ఉన్నది. పదునైన గొప్ప భావనాశక్తితో ఇది అనేకులు పట్టుకున్నది. నియమమును విశ్వసించు ఈ ఖచ్చితమైన సమర్థనలు, క్రైస్తవ విశ్వాసమునకు అతి కీలకమైనవిగా పరిగణించబడినవి. అయినసూ వారి విశ్వాసమునకు అనేకము ఖచ్చితమైన అర్థమును ఆపాదించలేకపోయినవి. తీవ్రమైన ఈ మొదటి నియమము సంఘము వలన దృక్పథముతో నిర్ధరించబడినది, అయినప్పటికీ, అవి ఇంకా అత్యంత అపార్థము మరియు వివాదస్పదమైన నియమములుగానే ఉన్నవి. ముందుకుపోతే, **ఇది స్పష్టముగా లేదా సంపూర్తిగా లేఖనములో ఎక్కడా చెప్పలేదు,** అయినసూ ఇది క్రైస్తవ విశ్వాసమునకు తప్పని సరియైన, ప్రధాన నియమముగ విశాలముగ పరిగణించబడినది. ఇందువలన, సంఘము యొక్క జీవితము మరియు విశ్వాసమునకు అతి కీలకమైన ఒక నియమము యొక్క లేఖపరమైన స్పష్టత మధ్యన ఒక ప్రత్యక్ష పరస్పర సంభందము కలిగియున్న, నామము, బైబిల్ పరమైన నియమము యొక్క (సత్య ఆధారమని చెప్పుకున్న) ప్రభావమైనటు వంటి ఒక స్వయం సిద్ధమునకు ఇది విరుద్ధముగ వెలుతున్నది." (పే. 11-12).

ఎరిక్సన్ త్రిత్వము నియమమునకు వున్న కొంత వ్యతిరేఖతను చెబుతున్నాడు ఎందుకనగా :

"....ఈ ప్రాముఖ్యమైన అంశము మీద బైబిల్ యొక్క **నిశ్శబ్ధత స్పష్టముగ** కనిపిస్తున్నది. **బైబిల్‌నందు త్రిత్వము నియమము యొక్క వాంగ్మూలము స్పష్టముగ వ్యక్తపరచ లేదని** తెలిపే వివాదము గల గమనికలివి, 1యోహాను 5:7 యొక్క **అసలైనది కాని స్వభావము** యొక్క గ్రంథ భాగ విమర్శవలన ప్రకటన వివరము వుంటూ ఉన్నది. **అమిత ప్రయాస అధీనములో మాత్రమే** చదువుటకు దగ్గరగా కనిపిస్తు ఉన్నది. ప్రశ్న, ఏదేమైనప్పటికి, అతికీలకమైన మరియు పునాదిగల నియమమయిన త్రిత్వము అను నియమము చాలా ప్రాముఖ్యమైనదిగా వాదించబడినది. ఒకవేళ అది నిజమయితే, బైబిల్‌లో ఇది ఎక్కడోటో తప్పనిసరిగ స్పష్టముగ, ప్రత్యక్షముగ, మరియు సంపూర్తిగ తప్పనిసరిగ చెప్పలేదెందుకు ? ఇది క్రైస్తవత్వపు అసమాన్యమైన పరియు ప్రత్యేకించి ఏర్పరచబడిన నియమమయితే, బైబిల్‌పరమైన ప్రకటనలో **మాత్రమే ఎలా ఇరికించబడి వుంటుంది** ? స్పష్టముగా లేని లేద సంధిగ్ధ అర్థములుగా ఉన్న బైబిల్ యొక్క అనేక భాగముల మొఱకు ఇచ్చు స్పందనలో మనం తరుచూ వింటున్న వాంగ్మూలములు ఇవి, 'చాలా చిన్న భావములుగా ఉన్న ఇది అస్పష్టమైన లేక సంపూర్ణగల బైబిల్ పరమైన విషయములుగా కనిపిస్తున్నవంతే'. ఈలోతైన విశ్వాసములు స్పష్టముగ మరియు అసందిగ్ధముగ ప్రకటించబడినవి. అనేటువంటి ప్రకటనను మనము తఱచు వినుచున్నాము. ఏది ఏమైనప్పటికీ, త్రిత్వము అనునియమమును గౌరవించుటకు విఫలమయ్యామని ఈ వాదన కనిపిస్తు ఉన్నది. స్పష్టముగ లేక బిగ్గరగా లేఖనములు ఎక్కడా చెప్పనటువంటి కీలకమైన విషయము ఇక్కడ కనిపిస్తున్నది. స్పష్టముగ లేక బిగ్గరగా లేఖనములు ఎక్కడా చెప్పినటువంటి కీలకమైన విషయము ఇక్కడ కనిపిస్తున్నది. **ప్రత్యక్షముగా ఇచ్చిన్న జవాబు ఈ విధమైన దాడిని చేయగలదు. ప్రత్యక్షము, స్పష్టము మరియు పొరపాటులేని పద్ధతిలో త్రిత్వము అను నియమమును**

బోధించమని ఏ లేఖన ప్రధాన భాగము చూపినా అది అసంభావ్యమైనది" (ఇటువంటి వాంగ్మూలములు తయారవుతున్న తరువాత త్రిత్వము అను నియమములో వాదించబడుతున్న నమ్మకముపైకి ఎరిక్‌సన్ ఎలా వెళ్ళగలడు?) **అతను ఇలా ముందుకు వెళుతున్నాడు,** త్రిత్వము అను నియమము యొక్క బైబిల్‌పరమైన స్థాయిని గూర్చి ఒక చివరిగా ఒక పూర్తి తీవ్రమైన ఆలోచనవున్నది. దానికి సంబంధించిన గ్రంథ భాగములు దీనికి విరుద్దముగ తర్కించుట కనిపిస్తున్నది.

1. మొదటి గ్రంథభాగముల వర్గము, **కుమారుడే సృష్టి అయివున్నాడని** చెప్పుట కనిపిస్తూన్నది." (ఆయనే ఉదాహరించినవి సామె. 8:22–26;అ.కా. 2:36;రోమా. 8:29;కొలో1:15; మరియుహెబ్రీ. 3:2. **యేసు** తాను "దేవుని సృష్టికి ఆదియునైనవాడు" అనే ప్రకటన 3:14లోని ప్రకటనను కూడ ప్రముఖముగ చేర్చటమైనది.").
2. "రెండవ విభజన యొక్క పాఠ్యాంశములు తండ్రియైన **దేవునిని మాత్రమే సత్యదేవుడని వర్ణించినవి, ప్రత్యేకించి అవి యేసువలన ఉచ్చరించబడినవి**" (ఆయన ఉదహరించినవి యోహాను 17:3; మార్కు 10:18, మరియు లూకా 18:19).
3. "మూడవ గ్రంథ భాగముల వర్గము **యేసును తండ్రికి దాసుడనియు లేక లోబడిన వాడనియు** సూచించుట కనిపించుచున్నది". (యోహాను 14:28; మరియు మత్త. 26:39లో ఆయనే ఉదహరించెను).
4. "చివరి గ్రంథ భాగముల వర్గము...**కుమారుని యొక్క పరిమతులను** గూర్చి అనగా జ్ఞాన హీనత, బలహీనత, శ్రమలు లేదా క్రొత్తదశలు నిహితమై వున్నవో లేవో అనే వాంగ్మూళముల నంతా సేకరించుచున్నవి" (ఆయనే ఉదహరించినవి మత్త 24:36; మార్కు 9:21;లూకా 2:52 మరియు హెబ్రీ 5:8) ఆ తరువాత ఎరిక్‌సన్ ఈ విధమైన వాంగ్మూలమును తెలియచేసాడు, "**ఈ గ్రంథ భాగములు అంత సులువుగా పూర్తి చేయబడేవి కావు**".

ప్రసిద్దిగాంచిన కేథలిక్ పండితుడు గ్రహమ్‌గ్రీన్, లైఫ్ అనే మేగజైన్‌లో కొన్ని సంవత్సరముల క్రితం చెప్పినది :

"కొన్నిసార్లు మన ప్రత్యర్థులు లేఖనములో స్పష్టముగ వ్యక్తపరచబడని సిద్ధాంతపరమైన విశ్వాసమును తప్పనిసరిగా అనుసరించక్కర్లే దనేవాదన జరుగుతున్నది...కాని **విడిపోయిన సంఘములు** సువార్తలలో **లేనటువంటి సంక్షిప్త అధికారము** కొరకు అటువంటి సిద్ధాంతములను **త్రిత్వముగా** వాటంతట అవే అంగీకరించినవి" **అని అతను చెప్పినది సరైనదే కావచ్చు !**

ఆడమ్ క్లార్క్ అనే మెథడిస్ట్ ట్రినిటేరియన్ తన యొక్క "బైబిల్‌పై ఆడమ్‌క్లార్క్ వాఖ్యానము"లో ఈ దృఢమైన వాంగ్మూలమును ఇస్తున్నాడు:

"నా యొక్క అభిప్రాయములో **అత్యంత అపాయకరమైన మరియు విరుద్ధ-లేఖనపరమైన** క్రీస్తు యొక్క **శాశ్వత కుమారత్వము** అను నియమమును నా నుండి అంగీకరించని వారి కొరకు తగినంత గౌరవముతో చెప్పటకు నాకు అనుమతింపబడియుండెనని నేను విశ్వసిస్తున్నాను" (పే.854).

రచయిత లీ స్ట్రోబెల్ తన పుస్తకము "ది కేస్ ఫర్ క్రైస్ట్" ("2 మిలియన్‌ల కాపీలు అమ్ముడవినవి") లో, యేసు యొక్క వ్యక్తిత్వమును గూర్చి, అస్బరి థియోలాజికల్ సెమినరి ట్రినిటేరియన్ ప్రొఫెసర్ బెన్ విథెరింగ్‌టన్‌తో రెండవసారి సంభాషిస్తున్నాడు. విథెరింగ్‌టన్ ఆసక్తిగల ఈ వాంగ్మూలమును ఇస్తున్నాడు, "ఒకవేళ ఆయన 'హలో, ప్రజలారా, యెహోవాగా వినబడుచున్న దేవుడను నేనే', అని సులభముగా ప్రకటిస్తే, యూదుల యొక్క తన దినము ఏ విధమైన త్రిత్వము యొక్క సిద్ధాంతమును కలిగి యుండదు. వారు దేవుని కుమారుని లేదా పరిశుద్ధాత్మను కాదుగాని-వారు యెహోవాగా పిలువబడిన-తండ్రియైన దేవునిని మాత్రమే ఎరిగి యున్నారు. కావున ఎవరైన ఆయనే దేవుడై యున్నాడని చెబితే, అది వారికి ఏవిధమైన జ్ఞానమును ఇయ్యజాలదు సరికదా అది స్పష్టముగా **దేవునిని-ముక్కలుగా జేసినట్లు** కనిపిస్తుంది" (పే. 133).

ట్రినిటేరియన్ సిద్ధాంతకర్త జేమ్స్ హేస్టింగ్స్, ప్రసిద్ధి గాంచిన తన పుస్తకము "బైబిల్ యొక్క హేస్టింగ్స్ నిఘంటువు" లో అదే మాదిరిగా చెబుతున్నది :

"క్రీస్తుని దేవునిగా పరి.పౌలు అధిరోహించినాడనే ప్రతి విధమయిన భాషను మనము ముఖ్యముగా ఒప్పుకొనకూడదు. యూదుల ఆలోచనలో మానవుడు దేవుడుగా అయ్యాడనేది భరింపరాని ఒక దైవదూషణగా ఉంటూ యున్నది" (పే. 707).

హేస్టింగ్స్ ఇంకా ఇలా చెబుతున్నది :

"దేవుడు', **క్రీస్తని ఎక్కడా లేని పేర్లను,** పరి.పౌలు చెప్పి యుండవచ్చు" మరియు అతను (హేస్టింగ్స్) ఊహించి చూపుతున్న లేఖనములు, "అన్నియూ అన్యదా చెప్పబడియున్నవి." హేస్టింగ్స్ దేనిని ఇలా పిలుస్తున్నాడు. "నూ.ని. దైవత్వ శాస్త్రమును **అత్యంత కలవరపరుస్తున్న సమస్యలు**". అతను ఇలా చెబుతున్నాడు"నిస్సాక్షికమైన బాష్యము లేనిది (లేఖనములను వివరించుటలో నైపుణ్యత) **దేవుని క్రిందవున్న స్థానము** క్రీస్తునకు ఇవ్వబడినదని మరళ మరళ చెప్పటను తిరస్కరిస్తున్నది. ఆయన విమోచన కార్యము మరియు స్థానము తిరిగి ప్రత్యక్షముగ తండ్రికే గుర్తింపు నిస్తున్నది. ప్రపంచమునకు బహుమతి క్రీస్తు లేక క్రీస్తు మీద దయచూపబడిన మహిమ రెండునూ **దేవుని కార్యమునే వెల్లడింపజేస్తున్న** 'దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి' (ఫిలి. 2:9), 'తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక' (రోమా 8:32), 'దేవుడు తన కుమారుని పంపెను' (గల 4:4), ఇటువంటి వ్యక్తీకరణలను మనము కలిగియున్నాము. **ఇదంతా అంగీకరింపబడినది, సహించబడినది, సాధించబడినది, తండ్రియైన దేవునికే మహిమ**'. హేస్టింగ్స్ ఇలా కొనసాగిస్తున్నాడు, "ఇంకా ఎక్కువగా వున్న స్పష్టమైన సందేశములు 1 కొరి 11:3 'స్త్రీకి శిరస్సు **పురుషుడనియు, క్రీస్తునకు శిరస్సు దేవుడనియు**, మరియు 1 కొరి. 15:28లో, **దేవునికి రాజ్యమును అప్పగించుటకు** క్రీస్తు చిత్రించబడినాడు, మరియు 'దేవుడు సర్వములో సర్వమగు నిమిత్తము' **చివరికి తానే సర్వోన్నతునికి లోబడును. ఈ తత్వవిరోధమును పరిష్కరించుటలో బహుశా, పరిపౌలు ఎక్కువగా మనకు సమాచార మందివ్వలేదు**" (పొంతనలేనిది) (పీ 708). **పౌలు అసంబద్ధమైనవాడుకాదు**, యేసును "దేవుడు"గ చేయుటకు మన ప్రయత్నములలో, పౌలు వివరించిన దానియందు మనమే పొంతనలేకుండా వున్నాము."

ప్రొఫె. జేమ్స్‌డన్, అనే ట్రినిటేరియన్ పండితుడు తన సంపూర్ణ రచన "క్రైస్టోలజి ఇన్ మేకింగ్" లో చేర్చిన వాంగ్మూళములివి :

"దేవుని యొక్క మాట (వాక్యము) తో క్రీస్తు గుర్తించబడినాడని (ముందుగా వుండియున్నాడని లేక ఇతరత్రా) పౌలు ఏ చోటను సూచించునట్లు స్పష్టముగ లేదు" (పే. 39). " అదే మాదిరిగా అపోస్తులుల కార్యములలో ముందరనే ఉండియున్నాడనే ఏ విధమైన క్రైస్టోలజి యొక్క గురుతు లేదు" (పే. 51). "మత్తయి మరియు లూకాలలో 'యేసు' ని దైవిక కుమారతత్వము అనేది తన యొక్క జననము లేక సమాన్య భావనకు నిర్ధిష్టమైన గుఱుతుగా వున్నది,... ఆయన **దేవుని కుమారుడై** యున్నాడు కనుకనే ఆయన జననము **పరిశుద్ధాత్మ వలన సృష్టింపబడిన ఒక కార్యమైయున్నది**" (పే. 61). "మొదటి క్రైస్తవ్యము యొక్క కాలములో 'దేవుని కుమారుడు' అనేది ముందుగా వుండుట లేదా అవతారములనేవి క్రైస్టోలజీ యొక్క స్పష్టమైన సాధనము కానేకాదు. అటువంటి క్రైస్టోలజి యేసు ఏవిధమైన నిర్దిష్టమైన స్థాయితో వున్నాడనేదాన్ని ఖచ్చితముగా గుర్తించలేకపోతున్నది.... అటువంటి క్రైస్టోలజిను మత్తయి లేక లూకా లేదా మార్కు లేక పౌలు నందు మనము కనుగొనవచ్చునటకు దీని సంభావ్యత తక్కువ" (పే.64). "ఒక ఆత్మ లేదా జీవాత్మ, దూత లేదా దేవదూత ఆకారముగా తన జన్మకు యేసు ఉనికి ముందరిగా వుండేమోననే భావన మనము చదివిన ఏ విధమైన పాఠ్యాంశము లోనూ లేదు. జీవాత్మ లేదా ఆత్మ, దూత లేక దేవదూత ఆకారముగా భూమి మీద యేసు ఎంతో కొంత వున్నాడనే భావము లేనే లేదు" (పే.159). "యేసు ఉనికి భూమిమీద ఆత్మగా ముందుగనే నిర్దేశింపబడినదని కాని లేదా ఆత్మయొక్క **అవతారము** యేసు అనుకొని వారు (నూ.ని.రచయితలు) అనుకోలేదు" (పే. 61). "అభివృద్ధి చెందిన ఈ ముందటి దశలలో (పౌలు' రచనల కాలములు) అవతారము దాల్చుటకు ముందుగనే క్రీస్తు వుండియున్నట్లుగా అవగతమవుతుందని లేదా సృష్టిలోని చురుకైన బహుమతిగ వుండి యుండుటకు క్రీస్తు ఆలోచనశక్తిగ యున్నాడని చెప్పుటకు ఇది సరిగి లేకున్నది" (పే. 211). "**భూమిపై కనిపిస్తానని లేదా తన జననమునకు ముందుగా దేవునితో ప్రాముఖ్యత కలిగియున్నట్లుగా యేసు చెప్పటమును లేక ఆ ఆలోచనను ఏదియు సూచించలేదు.**" (అది) "క్రైస్టోలజికల్ ఆలోచన అనేది క్రీస్తు జాడను కనుగొనలేకుండగ వున్నది. "**దేవుని కుమారుని అవతారమును కలిగియున్నానని యేసు విశ్వాసించాడని మనము వాదించజాలము**" (పే. 254). "విశ్వాసము విస్తరించుట లేక క్రమేపీ అవగాహన వలన 'వృద్ధి చెందిన **అన్యమత మూఢ నమ్మకము**' **ప్రసిద్ధి గాంచిన క్రైస్తవమూఢ నమ్మకము**గ మార్పు చెందుట ఎల్లప్పుడూ సాధ్యమగుచున్నది" (పే. 251).

స్నేహితుడా, యేసు, పౌలు, మత్తయి, మార్కు లూకా మరియు పేతురులకు అవతారము మరియు ముందుగ-ఎరిగి యుండుట అనేవి అసలు తెలియనట్లయితే, ఇది **జరిగినది కాదు!** ఈ ప్రవేశములన్నిటి తరువాత ఇది నన్ను కలవరపరచుచున్నది, ప్రొఫె. డన్ ఒక "ట్రినిటేరియన్ ఒప్పుకోలు" తో తన గ్రంధమును ముగించాడు (పే. 268). తాను చనిపోయానని ఒక వ్యక్తి చెప్పిన కథను ఇది నాకు గుర్తు చేస్తున్నది. అతనిని మరియొక విధంగా ఒప్పించుటకు స్నేహితులు మరియు కుటుంబము భాదలో అనేక ప్రయత్నములు చేసినా, అతనిని ఒప్పించలేకపోయారు. చివరిగ నిరాశలో అతని కుటుంబము అతనిని బాగుగ పరీక్షించే ఒక మానసిక వైద్యుని యొద్దకు తీసుకెళ్లారు. నిరాశలో కూడ, వైద్యుడు ఒక ఆలోచన కలిగి అడిగాడు "నిన్ను ఒకటి అడుగనివ్వు, మృతుల రక్తము స్రవించగలదా? "లేదు, మృతుల రక్తము స్రవించదు" అతను చెప్పాడు. "నిశ్చయంగా"? వైద్యుడు అడిగాడు. "అవును నిశ్చయంగ!" అతను చెప్పాడు. అతని వ్రేలిని వైద్యుడు గట్టిగపట్టి సూదితో గ్రుచ్చి రక్తము వచ్చేచోటును చూసి అడిగాడు " ప్రస్తుతము, దీని గూర్చి ఏమనుకుంటున్నావు?". "అలాగే నాదే తప్పు", ఆ వ్యక్తి బాధతో అరుస్తూ చెప్పాడు "మృతుల రక్తము స్రవిస్తుంది"!

విశ్వసింపదగిన ఇతరమూలముల నుండి వెల్లడించిన వాంగ్మూళములు :

బైబిల్‌నందు కనుగొనబడని త్రిత్వము యొక్క నియమమును గూర్చి వెల్లడించిన వాంగ్మూళములను చేసిన ఎన్‌సైక్లోపీడియా, నిఘంటువులు, మరియు లౌకిక కార్యములుగ ఉన్నటువంటి విశ్వసింపదగిన ఇతరమూలములు కూడ వున్నవి. వీటి యొక్క తప్పులేక ఒప్పును గూర్చి అవి స్పష్టమైన "పిండి చేయుగొడ్డలి" ని కలిగి లేవు. కాని ఈ వాంగ్మూళములు పాండిత్యము మరియు చరిత్రపై ఆధారపడినవి. ఇక్కడ కొన్ని ఉదాహరణలు :

"త్రిత్వము నియమము; అను కేథోలిక్ విశ్వాసము ఇది : మేము త్రిత్వములో ఒకరినే ఆరాధిస్తాము, కాని ఒకరు తండ్రి, మరియొకరు కుమారుడు, వేరొకరు పరిశుద్ధాత్మ-మహిమ సమానమైనది; ప్రభావము సమనిత్యమైనది. లేఖనలమునుండి పూర్తిగా వృద్ధి చెందిన వీటి నియమము కనుగొనబడలేదు. దీనిని పా.ని.లో కనుగొనుటకు ఆధునిక దైవత్వశాస్త్రము అన్వేషణ చేయలేదు. ఆసమయములో ప్రొటస్టంట్ సంఘము త్రిత్వము అను నియమమును **నిశితమైన పరీక్ష చేయకుండ** ఎక్కువగా తీసుకున్నది (న్యూ ఇంటెల్. ఎన్‌సై. 1916 ఎడ్ ; వాల్యూమ్ 23; పే. 47,477).

"అపోస్తులులు వ్రాసిన పత్రికలు లేక అపోస్తులులు కార్యములలో త్రిత్వము అను సూత్రమును ఎక్కడ కనుగొనలేదు." (ఇంటెల్, స్టాండర్డ్ బైబిల్ ఎన్ సై; వాల్యూ. 1; పే. 396).

"నూ.ని.లో నమోదు చేయబడిన (బోధన) గా త్రిత్వము అను నియమము అపోస్తులులు బోధన రూపించిన బాగము కాదు." (ఎన్‌సై. ఇన్‌టెల్;యు.అప్‌గ్లాస్‌గో; 1982 ఎడ్; వాల్యూ 18; పే. 226).

"తప్పుగా చదవబడుతున్న యోహాను 'సువార్త' ప్రారంభము యొక్క సామాన్యముకాని అసమాన్యాదికారమును ఈ విధముగా చదవాలని చెబితే : 'ఆదియందు కుమారుడుండెను, కుమారుడు దేవుని యొద్ద ఉండెను, కుమారుడు దేవుడై యుండెను'. ఇక్కడ వాక్యము బదులుగా కుమారుని చేర్చితే జరిగేదేమిటంటే, ఆ మార్గముగా ప్రారంభమునుండి వున్న దైవములాంటి ఒక సభ్యుడిగా కుమారుడు చేయబడినాడు". (డా. కొలిన్ బ్రౌన్, "త్రిత్వము మరియు అవతారము : అన్వేషణలో సమకాలీన శాస్త్రీయము : ఎక్స్ ఆడిటు; (7); 1991; పే. 88-89).

ఒకే ఒక వ్యక్తి (తండ్రియైన దేవుడు) నందు వున్న విశ్వాసులు, "మూడవ శతాబ్ధపు (ప్రారంభమునకల్లా **అతిపెద్ద జనాంగముగా ఏర్పడినారు**". (ఎన్‌సై. బ్రిటాన్నిక; 11వ ఎడ్ ; వాల్యూ 23; పే. 963).

"పా.ని. లేదా నూ.ని. రెంటిలోనూ త్రిత్వము అను నియమము లేనే లేదని నేటి పండితులు, సామాన్యమైన ఒప్పుకోలుకు వచ్చారు. గతించిన-నాలుగవ-శతాబ్ధము లేదా పదమూడవ-శతాబ్ధపు క్రైస్తవ నియమము అక్కడే కనుగొని వుండవచ్చని ఊహించుటకు పా.ని. ఆలోచనా-ఆకృతులు మరియు ఉద్దేశ్యము వెనుకగ ఇది సుదూరము వెళుతున్నది. అదేవిధముగా, సంపూర్తిగా వ్యక్తపరిచిన త్రిత్వము యొక్క ఏ ఒక్క నియమమును నూ.ని. కలిగియుండ లేదు". (హార్పర్ కొల్లిన్స్ ఎన్ సై. ఆఫ్ కేథోలిజమ్; పే. 564-565).

"త్రిత్వము అనేది ఒక 'మర్మము' అది మానవ అవగాహన పరిధిని మీరివున్న ఒక విశాలభావము లేక సూత్రము. ఈ నియమము మానవ వాదము యొక్క జ్ఞానము వెనుకగా, పట్టుకొని వున్నప్పటికీ దీనిని... మానవ బుద్ధి వలన (ఇది సంపూర్తిగ అవగాహన కాకపోయినప్పటికీ) అర్థము చేసికొనవచ్చును. **తత్వ శాస్త్రము** మరియు **మనస్తత్వ శాస్త్రము** యొక్క నిబంధనలలో ఒక వివరణను తీసుకున్నపుడు, **మధ్యయుగముల** యొక్క ధర్మన శాస్త్రమునందు, ప్రత్యేకించి 13వ శతాబ్ధపు **ప్రభువర్గ పరిపాలనలో** తిరిగి పొందబడి, **పాశ్చాత్య దేశములలో** త్రిత్వము పూర్తిగా వృద్ధి చెందినది. (ఎన్‌సై. అమెరికన; వాల్యూ. 27; పే. 27-28).

"**నూ.ని. వృద్ధి చెందిన త్రిత్వము యొక్క నియమమును కలిగియుండలేదు.** తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ ముగ్గురూ సమానమైన సారము గలవారని అందువలన తండ్రి ఒక అర్ధములో సమానముగ వున్నాడని బైబిల్ ఎక్కడా ప్రకటించలేదు మరియు తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్మ మొ|| విధములుగ దేవుడే ఈవిధముగా వున్నాడనే భావనను బైబిల్ ప్రకటించలేదు. ఈ రెండు భావములు గల ప్రకటనలు, **బైబిల్ యొక్క సాక్ష్యము వెనుకగా సుదూరము వెళుతున్నవి.** అవిసంఘము యొక్క త్రిత్వము అను నియమము కలిగివున్న రెండుమడతలు" (న్యూ ఇంటిల్ డిక్షి. ఆఫ్ నూ.ని. థియోలజి; కొలిన్ బ్రౌన్, జెని.ఎడ్.; వాల్యూ. 2; పే. 84).

"కపడోనియన్లు మరియు ఎథినేసియన్లు యొక్క ముమ్మర ప్రయత్నముల వలన, **నాలుగవ శతాబ్ధమందు ట్రినిటేరియన్ నియమము** స్ఫుటంగా కనిపించినది... ఈ విధంగా **గతించిన నాలుగవ శతాబ్ధమునందు** త్రిత్వము అను నియమము **కీలక సూత్రమై** ఏకైక దేవుడు ముగ్గురు వ్యక్తులుగా చేయబడినాడు. మన యొక్క రక్షణ కొరకు దేవుడు, క్రీస్తు, మరియు ఆత్మలు సమాన బాధ్యత గలవారని బహిరంగముగ చెప్పటయే ఈ సూత్రముయొక్క ముఖ్యోద్దేశమై యున్నది, **ఈ విధముగా ప్రతీ ఒక్కరూ** దైవికముగా వున్నారు" (హార్పర్-కొల్లిన్స్, ఎన్‌సై. ఆఫ్ కేథోలిజమ్; రిచర్డ్ ఫి. మెక్ బ్రైన్; ఎడ్; పే. 1271).

"దేవుని గూర్చి భిన్నమైన సంబద్ధ నిర్ధారణలును వ్యక్తపరుచుటకు తీసుకువస్తున్న **గత-లేఖన పరమైన ప్రయత్నమే** త్రిత్వము అను నియయము... క్రైస్తవుల కొరకు అగుపడిన ఒకేదేవుడు వారు పిలిచేటువంటి మూడింతల 'పొడిమి', నందు, చెప్పుటకు, మూడు పద్ధతులు లేదా ఆకృతిలున్నవి. మూడింతల 'పొడిమి' ని అర్థము చేసికొనుట మరియు సూత్రీకరణలోని కష్టాలు స్ఫుటంగా వున్నవి. **నైసియలో సంగ్రహముగ చెప్పబడిన నియమమును చేయుటకు** అనేక విధములలో కేథోలిక్ మరియు ప్రొటెస్టంట్ దైవత్వ శాస్త్రము అన్వేషించినది. విజ్ఞతతో కూడిన మతపరమైన ఆలోచన యందు (17వ మరియు 18వ శతాబ్ధములు) **అనుభవము లేక వాదము రెంటిలోను ఆధారము లేని** మర్మము ఒక 'సాంప్రదాయము' గా త్రిత్వమును వ్యతిరేకించు ఒక ధృఢమైన ప్రతిస్పందన వున్నది" (అకాడమిక్ ఇంటిల్,ఎన్.సై; లెగ్జికన్ పబ్లి; 1992 ఎడ్.; పే. 300-301).

(అవతారము) "ముందుగవున్న-దేవుని కుమారుడే యేసు అను మానవునిగా కాబడినాడని క్రైస్తవనియమము అభిప్రాయమునకు వచ్చినది. యేసుముందుగా-వున్నాడను సందర్భముతో ఈ రచయితలు (మత్తయి, మార్కు, లూకా) వివరణ ఇవ్వలేదు. పౌలు మానవ అవతారము యొక్క సందర్భమును గూర్చి ప్రత్యక్షముగ వివరణ ఇవ్వలేదు.... **ఇది కేవలము మూడవ మరియు నాలుగవ శతాబ్ధములనందుగల సంఘము యొక్క పూర్వికులతో, అన్ని - అర్హతలు గల్గిన దైవతత్వశాస్త్ర అవతారముగ అభివృద్ధి చెందినది.**" "నిబంధన బోధన అనంతరము ఒక విలువగా వున్న తత్వ సిద్ధాంతమును మించిన, చారిత్రాత్మక రక్షణలోని **ఒక నిర్వహణ లేదా విధిని తెలిపిన "దేవుని కుమారుడు" అను నామము** చారిత్రాత్మక క్రైస్తవ భావములోని పరిణామమని వాడుక పదమయిన "నియమించుట" ను, రోమా 1:4 సూచిస్తున్నది. ఈ విధమైన వాడుక **పా.ని.యూదుల ఆలోచనతో** పొంతన కలిగియున్నది. (మత్తయి మరియు లూకా యొక్క జనన వివరణలు) " తత్వశాస్త్ర జ్ఞానములో ఒక దైవిక కుమార-తత్వము లేదా క్రైస్తవ సిద్ధాంతము యొక్క **ముందుగ-వున్న-మానవ అవతారము సూచించలేదు.** అంతకుమించి, చారిత్రాత్మక విమోచనలో ఒక మెస్సానిక పాత్ర కొరకు **గర్భము నుండే నిర్ణయించబడినవానిగా** యేసును సూచిస్తున్నది. దైవిక కుమారత్వము యొక్క వ్యాకరణము అర్థము లూకా 1:32-33లో స్పష్టముగ చెప్పబడినది. దేవుని ఉదహరించుటకు ఇది మొదటి వాడుకగ వున్నదని లేదా ఒకే విధమైన నిబంధన (త్రిత్వము) అని సంఘపాధరయిన టెర్టులియన్ (ఎ.డి. 145-220) వలన అంగీకరింపబడినది. **గత-బైబిల్ పరమైన కాలమందు** ఈ విధంగా సంపూర్తిగ వ్యక్తపరచబడిన త్రిత్వము సూత్రీకరించబడినది...చారిత్రాత్మక-క్లిష్టమైన పాండిత్యము వలన ఆమెదించబడని పా.ని. సాహిత్యము మొదటి మూలము జాడకు ఇంకా ప్రయత్నములు జరుగుచున్నవి. **నూ.ని.యందు కనుగొనబడని నాలుగవ మరియు అయిదవ శతాబ్ధముల గొప్ప సంఘ సభలు వలన ఇది వివరించబడినదిగా త్రిత్వము యొక్క నియమము చాలా కాలముగా అమలులోనున్నది.**" (హార్పర్-కొల్లిన్స్ బైబిల్ డిక్షి ; పాల్ జె. ఎచెట్‌మైర్, ఎడ్., 1996 ఎడ్;పే. 452-453, 1052-1053, 1178-1179).

నా మనసులోని ఈ వాంగ్మూలములన్నింటితో నా పాత స్నేహితుడు, కీ||శే|| బిషప్ డి.ఎల్. వెల్క్ చెప్పిన దానిని మనఃపూర్తిగా అంగీకరిస్తున్నాను అది, "సుదూరముగ వున్న పక్షి యొక్క ప్రతిబింబమును కాచిన నీరుగా త్రిత్వము అను నియమము బలహీనముగా ఉన్నది." బెల్‌వ్యూ బాప్టిస్ట్ చర్చ్ ఆఫ్ మెంపిస్, టి.యన్., పాస్టర్. కీ.శే||డా|| ఎడ్రియన్ రోగర్స్ త్రిత్వము యొక్క నియమముపై ప్రారంభించిన ఈ ఉపన్యాసము ఆశ్చర్యముగలేదు : " స్త్రీ లారా మరియు పురుషులారా, ఈ ఉపన్యాసమును ప్రారంభించే ముందుగ నేను ఒప్పుకుంటున్నాను నాకు అర్థము కానిది ఇది"(త్రిత్వము). ప్రసిద్దిగాంచిన గొప్ప రచయిత, డా|| బిల్లీగ్రహమ్ చెప్పిన తన అభిమాన రచయిత, నాకు ఈ మధ్యనే ఒక వుత్తరములో చెప్పిన ఇది ఆశ్యర్యము కాదు : "నీకు తెలిసినట్లుగా త్రిత్వము అనేది మొదటి 5 శతాబ్ధములలో అత్యంత వేడిగల చర్చనీయాంశమైన విషయముగ వున్నది. ఇది ఇంకా **మన బుర్రలను తొలుస్తూనే ఉన్నది.**"

దైవతత్వ శాస్త్రము తప్పనిసరిగ అర్థమవ్వాలి.

క్రైస్తవ దైవతత్వశాస్త్రమును గూర్చి "దైవతత్వాశాస్త్ర పునాది" అను పుస్తకమును ప్రారంభించినపుడు ప్రొఫె.రైరి చెప్పిన ఈ వాంగ్మూళములతో నేను ఏకీభవిస్తున్నాను :

"దైవజ్ఞానము" నుండి వచ్చిన "దైవతత్వశాస్త్రము"అను పధము అర్థము దేవుడు మరియు **హేతుబద్ధముగ వ్యక్తపరచిన** అర్థము "భూలోకమునకు అవతరించిన దేవుని మాట", మతపరమైన విశ్వాసము యొక్క హేతుబద్ధమైన భాష్యము అల్పమైనది. దైవతత్వ శాస్త్రము **అర్థమయ్యేది. హేతుబద్ధమైన రీతి,** ఒక **క్రమపద్ధతిలో** మానవ మనస్సు వలన సంపూర్తిగ ఇదీ అవగాహన కాగలదు" (పే. 13). రైరి ఇలా కొనసాగిస్తున్నాడు, "**స్పష్టమైన, తేలికయైన** లేక ఒక **సామాన్య** పద్ధతిలో దేవునిని తెలుసుకొనవచ్చును. మధ్యయుగమునకు సంబంధించిన **సందేహాస్పద భాష్యము** మరియు ప్రాచీన క్రైస్తవ స్వభావము అదేవిధమైన జాతిలోని ఫలితముదీనిని త్రోసిపుచుతున్నది" (పే.17). ప్రశ్చాత్తాపముగ, త్రిత్వము అనునియమమునకు వచ్చినప్పుడు సహోదరుడు రైరి తన యొక్క నియమమును తనే పగులగొట్టాడు.

వస్త్రములు లేని చక్రవర్తి

హన్స్ క్రిష్టియన్ ఎండెర్సన్ చెప్పిన "చక్రవర్తి' యొక్క నూతన వస్త్రములు" అనే కథ బైబిల్ పరముగ మూయబడిన త్రిత్వము అను నియమము యొక్క వెలితిని నాకు గుర్తుచేస్తున్నది. ఈ కథ ఆ చక్రవర్తి ఏ విధమైన దుస్తులు ధరించకపోయినప్పటికీ, తాను ధరించివున్నాననే అతని భ్రమను గూర్చి తెలుపుతున్నది.

ఇద్దరు మోసగాళ్లు పట్టణమునకు వచ్చి, చక్రవర్తి యొక్క గర్వమును సొమ్ము చేసుకొనుటకు, అతనిని కలవరపెట్టాలని నిశ్చయించారు. చక్రవర్తికి ఒక నూతన వస్త్రములను చేయుటకు వారికి వారుగ నియమించబడినారు, అందుకుగాను మంచి సిల్కును కొనుటకు వారికి సొమ్ము ఇవ్వబడినది, కాని వారు "ఒక సాలీడు గూడుగా కాంతివంతమైనవిగా" అదృశ్యమైన ఆశ్చర్యకరపు ఉత్తరీయము, పైజామా మరియు కోటును కల్పనచేసారు.

చక్రవర్తి ఎంతో ఆసక్తిగా ఎదురుచూడసాగాడు !ఆ మరునాడు తన పాలనాధికారులను పని ఎలా జరుగతున్నదో చూచుటకు పంపాడు. వారు అక్కడ తాము చూచిన దేమీలేదని చెప్పుటకు సిగ్గుపడి, వారు తిరిగి వచ్చిన ప్రతీసారి ఏమి దివ్యమైన రూపు ఏమి రంగులు అని అరుస్తూ వచ్చారు.

చివరికి చక్రవర్తి అపురూపమైన తన వస్త్రములను ధరించే గొప్ప ఊరేగింపు రోజు రానే వచ్చినది. అతను పెద్దగా అరుస్తూ తన పాలనాధికారుల సమక్షంలో, వాటిలోకి ప్రవేశించి, తాను దిగంబరుడనని వారికి చెప్పుటకు సాహసించలేదు. అతని పరివారమంతా తేరిపార చూచారు. ఒకసారి చూచినవారు మరొకసారి చూడలేదు, కాని, అందరూ "ఆహా ! ఇది ఎంతో సుందరమైనది !" అనే చక్రవర్తి అరుపులతో మమేకమైనారు. అతని రథము ఎదురుచూచుచున్నది. అతని మెడలో వేయుటకు ఒక్కొమోసగాడికి ఒక సిలువ ఇవ్వబడినది, మరియు ఒక్కొక్కరికి "చేనేత అయ్యగారు" అనే బిరుదు ఇవ్వబడినది, అతడు సైనిక విన్యాసమునకు బయలుదేరాడు.

వీధులలోను కిటికీల నుండి చూచిన ప్రతీ ఒక్కరూ సంతోషముగ ఈ విధముగా చెప్పారు, "ఆహా, చక్రవర్తి యొక్క నూతన వస్త్రములు ఎంత బాగున్నవి ! అవి అతనికి సంపూర్ణముగా సరిపోయినవి కావా ? అతని పరివారము ఎంత పొడవుగా వున్నారు !" అతను చూచుటకు ఏమీలేకుండా వున్నాడని చెప్పుటకు ఎవరూ సాహసించలేదు.

"కాని ఆ చక్రవర్తి వస్త్రహీనుడైయున్నాడు", అని ఒక చిన్నపిల్లవాడు చెప్పాడు. "మంచిది, అదే సత్యము !" ఆ పిల్లవాని తండ్రి చెప్పాడు. ఒక వ్యక్తి ఆ పిల్లవాడు చెప్పిన దానిని రహస్యముగ చెప్పాడు, "అతను ఏమీ వేసికొనలేదు. పిల్లవాడు చెప్పాడు అతను దిగంబరుడని". చివరికి ఆ పట్టణమంతా ధైర్యముతెచ్చుకుని బిగ్గరగా చెప్పారు, "చక్రవర్తి ఏమీ వేసుకొనలేదు !"

"నీవేమి చెబుతున్నావు ?" అని నీవు అడుగువచ్చును. నేను చెప్పేదేమిటంటే **త్రిత్వము అను నియమము బైబిల్‌పరంగా దిగంబరముగ వున్నది,** సత్యమును మరియు ప్రేమను చూచిన అటువంటి వారందరినీ నేను పిలుస్తున్నాను, వాటిని చెప్పుటకు నాతో కలవండి.

క్రైస్తవ ప్రేమలో,

Joel Hemphill

*ఈ భక్తిపూర్వకమైన అంశమును మరింత ఎక్కువగా అవగాహన చేసికొనులాగున పరిశుద్ధ గ్రంథమును చదువుటకు పరిశుద్ధాత్మ మిమ్మును ప్రేరేపించునుగాక. నేను వ్రాసిన **"దేవునికే మహిమ చెల్లును గాక"** అను పుస్తకమును కూడ సిఫారసు చేస్తున్నాను, వీటిని పేర్కొనబడిన అడ్రస్‌లో తీసుకొనగలరు.